www.prajasakti.com
ఆదివారం 15 సెప్టెంబర్ 2024
5
తూర్పుగోదావరి



జోడాలకు పలువురి అభినందన

తాళ్లపూడి : ఉద్యోగిగా, ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలపై పోరాటం చేయడంతో పాటు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ బ్లడ్ బ్యాంక్ డైరెక్టర్‌గా అనేక రక్త సేకరణ శిబిరాలు నిర్వహించి, పలు సేవా కార్యక్రమాలను చేపడుతున్న మండల గణాంక అధికారి జోడాల వెంకటేశ్వరరావును పలువురు అభినందించారు. కాకినాడకి చెందిన చేయూత సేవా సంస్థ జోడాలను ఘనంగా సత్కరించిన సందర్భంగా తహశీల్దార్ కార్యాలయ సిబ్బందితో పాటు తాళ్లపూడి మండల మానవతా శాఖ గౌరవాధ్యక్షులు సింహాద్రి జనార్ధనరావు తదితరులు వెంకటేశ్వరరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావుతో పాటు ఆయన భార్య రమాదేవి, కుమారుడు రుచీర్ మానవతా శాఖ పూర్వపు అధ్యక్షుడు అప్పన చంద్రదరగుప్త, దేవర్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అబేద్నెగో పాల్గొన్నారు.

నత్తనడకన ఈ-శ్రమ్ నమోదు

జిల్లాలో 5,44,810 మంది అసంఘటిత కార్మికులు
ఇప్పటికీ 2,24,810మంది నమోదుకు దూరం
అవగాహన కల్పించడంలో వెనుకబాటు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

అసంఘటిత రంగ కార్మికుల భద్రత, సంక్షేమం కోసం అమలు చేస్తున్న ఈ-శ్రమ్ లక్ష్యం జిల్లాలో నెరవేరడం లేదు. కార్మికులకు అవగాహన కల్పించకపోవడం, ప్రభుత్వం ప్రచారం నామమాత్రంగా నిర్వహించడం, సంబంధిత పోర్టల్‌లో ఉచిత నమోదుకు సర్కారు అవకాశం కల్పించినప్పటికీ పలు కామన్ సర్వీస్ సెంటర్ల నిర్వాహకులు అక్రమంగా డబ్బులు వసూళ్లు చేయడంతో నమోదు చేయించుకోవడం లేదు. మూడేళ్ల క్రితం ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు ప్రక్రియను ప్రారంభించినప్పటికీ ఇ ప్పటివరకు కనీసం లక్ష్యం నెరవేరలేదు. జిల్లాలో 5,44,810 మంది అసంఘటిత రంగ కార్మికులున్నారని గణాంకాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు కేవలం 60 శాతం మంది మాత్రమే వివరాలు నమోదు చేసుకున్నారు. గ్రామం యూనిట్‌గా కార్మికులను గుర్తించి న మోదు కార్యక్రమాన్ని నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకుంటే ప్రక్రియ వేగవంతం అయ్యే అవకాశాలున్నాయి.

ఈ శ్రమ్ పథకం ప్రయోజనాలు

.ఈ-శ్రమ్‌లో చేరిన ప్రతి అసంఘటిత కార్మికుడికి 12 అంకెలు గల ప్రత్యేక యూనివర్సల్ ఐడెంటిఫికేషన్ నంబరుతో (యుఎఎన్)గుర్తింపు కార్డు ఇస్తారు. ఈ కార్డు ఉంటేనే ప్రభుత్వం అందించే అన్ని రకాల సామాజిక భద్రత పథకాలు, వివిధ సంక్షేమ పథకాలు వర్తింపజేస్తారు. ఇందులో నమోదు చేసుకున్న ప్రతీ కార్మికుడికి ఒక సంవత్సరం పాటు ప్ర ధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద రూ. 2 లక్షల ప్రమాద, మరణ, అంగవైకల్య బీమా ఉచితంగా కల్పిస్తారు. ప్రభుత్వం అ సంఘటితరంగ కార్మికులనుద్దేశించి చేసే పథకాలు, విధానాలకు ఈ డేటా బేస్‌నే ప్రామాణికంగా తీసుకోనున్నారు. వలస కార్మికులు ఎక్కడ ఉన్నారో గుర్తించి వారిక ఉపాధి కల్పించడం లక్ష్యంగా కార్యక్రమం చేపట్టారు. కార్మికుల సామాజిక భద్రత కోసం అందించే ఆర్థిక సాయం కా ర్మికులకు లేదా నామినీ ఖాతాకు నేరుగా జమ చేస్తారు. దీంతో పాటు ప్రధాన మంత్రి శ్రమ యోగి మాన్‌దన్‌లో కార్మికులు చేరవచ్చును.

అసంఘటిత రంగ కార్మికుల అంతా అర్హులే

ఈ శ్రమ్ పథకంలో చేరేందుకు అసంఘటిత కార్మికులందరూ అర్హులే. వ్యవసాయ రంగ కూలీలు, ఆశా వర్కర్లు, వలస కా ర్మికులు, కొరియర్ బాయ్స్, తోపుడు బండి వర్తకులు, మత్స్య కార్మికులు, పాల వ్యాపారులు, చేతి వత్తి వారు, భవన, ఇతర కార్మికులు, ఇఎస్ఐ, ఇపిఎఫ్ సభ్యత్వం లేని వారంత అర్హులు. చేనేత కార్మికులు, వండ్రంగులు, ఇటుక బట్టి, రాతి క్వారీ కార్మికులు, మిల్లు కా ర్మికులు, వార్తా పత్రిక విక్రేతలు, ఆటో డ్రైవర్లు, రిక్షా కార్మికుడు, కూరగా యలు, పండ్ల విక్రేతలు, పశు సంవర్ధక కార్మికులు, బీడీ రోలింగ్ కార్మి కులు, క్షురకులు, ఆశా, అంగన్‌వాడీ వర్కర్లు, చిన్న, సన్న కారు రైతులు, పాడి పరిశ్రమ, రాడ్ బెండింగ్, ఫ్లంబింగ్, టైల్స్, ఎలక్ట్రిషన్, వెల్డింగ్, ఇటు క, వ్యవసాయ రంగంలోని కార్మికులు, చేనేత, ఇటుక బట్టి, రైస్ మిల్లు, భవన నిర్మాణం, బీడీ కార్మికులు, రిక్షా, ఆటో, లారీ డ్రైవర్లు, వీధి వ్యాపారులు, వార్తపత్రి కల్లో పనిచేసే కార్మికులు నమోదు చేసుకునే అవకాశం ఉంది.

కార్మికులు నమోదు చేయించుకోవాలి

ఈ శ్రమ్‌లో పేర్లు నమోదు చేసుకున్న వారికి ప్రధాన మంత్రి బీమా యోజన పథకం అమలు జరుగుతోంది. 16 నుంచి 59 సంవత్సరములు లోపు అసంఘటిత రంగాలలో పనిచేసే వారంతా ఈ శ్రమ్‌లో నమోదుకు అర్హులే. అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకు ఈ శ్రమ్ పోర్టల్‌ను ప్రవేశ పెట్టారు. ఈ అవకాశాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోగలరు.

- బిఎస్ఎం.వలీ, జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్

ఉచిత నమోదుకు అక్రమ వసూళ్లు

పథకంలో చేరడానికి 16 ఏళ్ల నుంచి 59 ఏళ్ల లోపు ఉండే కార్మికులు ఈ-శ్రమ్ పోర్టల్‌లో రిజి స్ట్రేషన్ ఉచితంగా చేసుకునే వీలును కల్పించారు. కామన్ సర్వీసు సెంటర్లు, గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయా లు, మీ సేవా కేంద్రాలు, సీఎస్‌జీ సెంటర్లు, పోస్టాఫీసుల్లో వివరాలు న మోదుకు అవకాశం కల్పించారు. కామన్ సర్వీసు సెంటర్‌లలో ఉచితం గా నమోదు చేసుకునే అవకాశం ఉంది. పలువురు కామన్ సర్వీసు సెం టర్ నిర్వాహకులు కార్మికుల వద్ద రూ. 50 నుంచి రూ. 100 వరకు అక్ర మంగా వసూళ్లు చేస్తున్నారు. దీంతో నమోదుకు కార్మికులు ముందుకు రావడం లేదు. కొన్ని ప్రాంతాల్లో సీఎస్‌సీ కేంద్రాలు అందుబాటులో లేకపోవడం నమోదు ప్రక్రియ నత్తనడకన సాగడానికి మరో కారణంగా నిలుస్తోంది. కార్మికులు తమతమ మొబైల్‌లో ఆన్‌లైన్ విధానంలో సైతం నమోదు చేసుకునే అవకాశాన్ని కల్పించారు.



శాంతించిన నది

గోదావరికి తగ్గిన వరద
అన్ని ప్రమాద హెచ్చరికలు ఉపసంహరణ

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

గత నాలుగు రోజులుగా వరద ప్రవాహంగా పోటెత్తిన గోదావరి శనివారం నాటికి శాంతించింది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద ప్రవాహం సాధారణ స్థితికి చేరుకుంది. శుక్రవారం వరకూ మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయిలో ప్రవహించిన వరద అదే రోజు అర్ధరాత్రి దాటిన తరువాత క్రమంగ తగ్గుముఖం పట్టింది. రాత్రి 1 గంటలకు 11.70 అడుగులకు తగ్గడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను ఉపసంహరించుకున్నారు. శనివారం రాత్రికి వరద మరింత తగ్గింది. బ్యారేజీ వద్ద 10.20 అడుగుల నీటి మట్టం నమోదైంది. ఇదే సమయంలో భద్రాచలం వద్ద 38.90 అడుగులకు నీటి మట్టం తగ్గింది. కాటన్ బ్యారేజీ నుంచి 7,69,697 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడిచి పెడుతున్నారు. తూర్పు, మధ్య, పశ్చిమ డెల్టా కాలువలకు 12,700 క్యూసెక్కులను విడిచిపెడుతున్నారు. వరద తగ్గుముఖం పట్టడంతో అల్లూరి సీతారామరాజు జిల్లా, తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల్లోని పరివాహక ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జిల్లా కోనసీమ జిల్లాలో లంకలు ముంపు నుంచి బయట పడ్డాయి. కాజ్‌వేలపై రాకపోకలు యథావిధిగా సాగుతున్నాయి.

రాజీ మార్గమే రాజమార్గం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజీ మార్గమే రాజమార్గమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత అన్నారు. శనివారం జరిగిన జాతీయ లోక్‌అదాలత్‌తో ఆమె పాల్గొన్నారు. వివిధ కేసుల్లో రాజీపడిన వారికి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో స్పెషల్ లోక్ అదాలత్, జాతీయ లోకాదలత్‌లో గత సంవత్సరంలో రూ.100 కోట్ల వరకు లబ్ధిదారులకు నష్ట పరిహారం చెల్లించామన్నారు. సుప్రీం కోర్టు, హైకోర్టు ఆదేశాల మేరకు ఇన్సూరెన్స్, సివిల్ తగాదాలు, మోటారు వాహన ప్రమాదాలు, రాజీ పడతగ్గ క్రిమినల్ కేసుల పరిష్కారం లబ్ధిదారులు చేసుకోవ చ్చన్నారు. కక్షిదారులకు సత్వర న్యాయం చేయాలనే లక్ష్యంతో డిఎల్ఎస్ఎ పని చేస్తుందని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా తక్షణం రాజీ చేయడం వల్ల ఉభయులకు సత్వర న్యాయం జరుగుతుందన్నారు. కక్షిదారుల్లో లోక్ అదాలత్‌లపై మరింతగా అవగాహన పెంచి సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడం అందరి బాధ్యత అన్నారు. నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అగ్ని ప్రమాదం జరిగిన సందర్భంగా అడబాల దేవిప్రసాద్‌కి రూ.1.06 కోట్లు, శ్రీరామ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా మాధురి శివశంకర్‌కు రూ.60 లక్షలు, టాటా జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా బి.మహేష్‌కుమార్‌కు రూ.25 లక్షలు, ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా జి.సతీష్ కుమార్‌కు రూ.20.75 లక్షల చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో 1వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఆర్.శివకుమార్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి కె.ప్రకాష్‌బాబు, రాజమండ్రి బార్ అసోసియేషన్ సెక్రటరీ పి.రమేష్, అదనపు జిల్లా న్యాయమూర్తులు, సీనియర్ సివిల్ న్యాయమూర్తులు, జూనియర్ సివిల్ జడ్జిలు, న్యాయవాదులు, డిఎల్ఎస్ఎ సిబ్బంది, కక్షి దారులు, ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత

సీతారాం ఏచూరికి ఘన నివాళి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం



పేద ప్రజలు, విద్యార్థులు, కార్మికుల తరపున దేశవ్యాప్తంగా ఉద్యమాలు నడిపిన ఉద్యమ ప్రదాత, పోరాట యోధుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం కార్మిక లోకానికి తీరని లోటు అని పలువురు నాయకులు అన్నారు. శనివారం తాడిపర్రు కొబ్బరి ఒలుపు, దింపు సంఘం మండల కార్యదర్శి అబ్బు వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఏచూరి సంతాప సభను నిర్వహించారు. తొలుత ఏచూరి చిత్రపటానికి పలువురు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. నాటి భారత ప్రధాని ఇందిరా గాంధీ సమక్షంలోనే ఇందిర రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన ధీశాలి ఏచూరి అన్నారు. ఆయన్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాడిపర్రు ఎంపిటిసి కట్టా వెంకటేశ్వరరావు, తూరుగోపు వెంకటేశ్వరరావు, మారిశెట్టి సూరిబాబు, వెలిగట్ల కాశాస్త్రి, దాసరి సత్యనారాయణ, గంగ వెంకటరమణ, బొల్లా త్రిమూర్తులు, కోమటి సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

దళిత యువకుడు అదృశ్యం

ప్రజాశక్తి - రాజానగరం

దళిత యువకుడు అదృశ్యం తూర్పుగానుగూడెంలో తీవ్ర చర్చనీయాంశమైంది. రాజానగరం మండలం తూర్పుగానగూడెం గ్రామానికి చెందిన కాపు నాగన్న గత నెల 27న గ్రామ శివారు కట్టా చెరువులో చేపలు పట్టడానికి వెళ్లాడు. అప్పటి నుంచి తిరిగి రాలేదు. దీనిపై ఈనెల 6న నాగన్న భార్య చిన్నారి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్ఐ మనోహర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కట్టా చెరువు గట్టుపై నాగన్న చెప్పులను పోలీసులు గుర్తించారు. ఆయన ఆచూకీ కోసం గాలిస్తున్నారు. గతంలో చెరువులో చేపలు పడుతుంటే కొందరు యువకులు నాగన్నను కొట్టారని మళ్ళీ పట్టుకుంటే చంపేస్తామని బెదిరించారని బంధువులు చెబుతున్నారు. వారే ఏమైనా చేసి ఉంటారని నాగన్న భార్య చిన్నారి, తాత పాపయ్య అంటున్నారు. దీనిపై కేసు నమోదు చేశామని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ మనోమర్ తెలిపారు.

బస్‌పాస్‌ల పంపిణీ

ప్రజాశక్తి - పెరవలి

కాకరపర్రు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం 200 మంది విద్యార్థులకు బస్‌పాస్‌లను పంపిణీ చేశారు. సావరంలోని కోస్టల్ ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ చిలుకూరి రామకృష్ణ ఆర్థిక సాయంతో తణుకు ఆర్‌టిసి డిపో వారు ఈ బస్‌పాస్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కొండూరి శ్రీరామచంద్రమూర్తి, వ్యాయామ ఉపాధ్యాయులు జేమ్స్ డిపో ఉద్యోగి ములగాల వెంకట రత్నం పాల్గొన్నారు. తణుకు డిపో మేనేజర్ సప్పా గిరిధర్‌కుమార్ పాల్గొన్నారు. దాత చిలుకూరి రామకృష్ణకు హెచ్ఎం కృతజ్ఞతలు తెలిపారు.



ఆధునిక వైద్యాన్ని అందుబాటులోకి తేవాలి

యూనివర్సల్ హాస్పిటల్స్ ప్రారంభోత్సవంలో
మంత్రులు సత్యకుమార్‌యాదవ్, కందుల దుర్గేష్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఆధునిక వైద్య సేవలను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తేవాలని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా శాఖ మంత్రి వై.సత్యకుమార్‌యాదవ్ అన్నారు. రాజమహేంద్రవరం దానవాయిపేటలో ఏర్పాటు చేసిన యూనివర్సల్ హాస్పిటల్స్‌ను ఆయన పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్ఎలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్, బి.బలరామకృష్ణ, కామినేని శ్రీనివాస్, మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు, ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చల్లా శంకరరావు తదితరులు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్‌యాదవ్ మాట్లాడారు. ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో అత్యాధునిక హాస్పిటల్స్‌ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. రాష్ట్రాన్ని సంపూర్ణ ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దటమే తమ లక్ష్యమన్నారు. మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పేదలకు సైతం కార్పొరేట్ వైద్య సేవలను అందుబాటులో తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. యూనివర్సల్ హాస్పిటల్స్‌లో అత్యాధునిక వైద్యం ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి వచ్చిందన్నారు.

యూనివర్సల్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ ఆరుమిల్లి రాజేంద్రబాబు మాట్లాడుతూ అత్యంత అనుభజ్ఞులైన వైద్య నిపుణులు, అంతర్జాతీయ స్థాయి సాంకేతికత సంపత్తితో యూనివర్సల్ హాస్పిటల్స్ సేవలందిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా 'నీ ప్లస్' అగ్‌మెంటెడ్ రియాలిటీ సాంకేతికతను అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. ఈ టెక్నాలజీ ద్వారా మోకీలు మార్పిడి, తుంటి మార్పిడి, విరిగిన ఎముకలకు శస్త్రచికిత్సలు, ఆర్థ్రోస్కోపీ, కీళ్ల నొప్పులకు చికిత్సలు, మెడ, వెన్నునొప్పులకు చికిత్సలను అత్యాధునిక విధానంలో చేయొచ్చన్నారు. అతి తక్కువ కోతతో సర్జరీ చేయడం వల్ల పేషెంట్ త్వరగా కోలుకోగలుగుతారని తెలిపారు. డాక్టర్ ప్రశాంతి కోనేరు నేతత్వంలో చిన్నపిల్లలు, నవజాత శిశు విభాగం, డాక్టర్ ఆరుమిల్లి కృష్ణ ఫణీంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో చర్మ సంరక్షణ, సౌందర్య చికిత్సా విభాగం, డాక్టర్ స్ఫూర్తి కొల్లూరి సారథ్యంలో కేన్సర్ చికిత్సలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆరుమిల్లి ప్రసాద్‌చౌదరి, డాక్టర్ ఆరుమిల్లి సీతారత్నం, పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు.



యూనివర్సల్ ఆసుపత్రిని ప్రారంభిస్తున్న మంత్రులు సత్యకుమార్ యాదవ్, దుర్గేష్

జిల్లా ఆసుపత్రి, వైద్య కళాశాలపై సమీక్ష

రాజమహేంద్రవరంలో నిర్మించిన వైద్య కళాశాలను, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి మంత్రి సత్యకుమార్ యాదవ్ సందర్శించారు. రోగులకు అందిస్తున్న సేవలపై సమీక్షించారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడారు. రాజమండ్రిలో 350 మంది వైద్యులు, సిబ్బంది ఉన్నారన్నారు. 750కి పైగా బెడ్స్ ఉన్నాయన్నారు. రోజుకు వెయ్యికి పైగా ఒపీలు ఉంటాయన్నారు. ఆస్పత్రిలో మౌలిక సదుపాయాలు, సిబ్బందికి జీతభత్యాలు ఇచ్చే విధాన్ని గత ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. రాజమండ్రి జిజిహెచ్‌లో 304 మంది వైద్యులు వైద్య సిబ్బంది ఉండాల్సి ఉండగా 180 మంచి మాత్రమే ఉన్నారన్నారు. ఆసుపత్రిలో 98 మంది సూపర్ స్పెషాలిటలు ఉంటే 28 ఖాళీలు ఉన్నాయన్నారు. నూతన వైద్య కళాశాలలో మౌలిక సదుపాయాలు ఫ్యాకల్టీ లేకుండా వైద్య విద్యను విద్యార్థులకు ఎలా అందిస్తారని గత ప్రభుత్వానికి తెలియాలని మంత్రిగా చేస్తున్నారు. గత ప్రభుత్వం వైద్య రంగంలో రూ.2500 కోట్ల బకాయి పెటిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల కాలంలోనే 652 కోట్లు వైద్య ఆరోగ్య రంగానికి చెల్లించిందన్నారు. ఆయన వెంట కలెక్టర్ ప్రశాంతి, ఎంఎల్‌లు ఆదిరెడ్డి శ్రీనివాస్, బుచ్చయ్య చౌదరి, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

విద్యతోనే బంగారు భవిష్యత్తు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విద్యతోనే బంగారు భవిష్యత్తు సాధ్యమని రాజమహేంద్రవరం సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ విద్యార్థులకు సూచించారు. లాలాచెరువు చౌడేశ్వరినగర్‌లో ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలను ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో సమస్యలు, సిలబస్‌పై ఆరా తీశారు. బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, స్థానిక టిడిపి నాయకులు మరుకుర్తి రవి యాదవ్, యిన్నమూరి దీపు, చింతపల్లి నాని, గుదే రఘు నరేష్, చాపల చిన్న రాజు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

సాయంత్రం 6గంటల్లోగా నిమజ్జనాలు

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

గణేష్ విగ్రహాల నిమజ్జనాలను సాయంత్రం 6 గంటలలోపు పూర్తి చేసుకోవాలని సిఐ పి.విశ్వం నిర్వాహకులకు తెలిపారు. ఎస్‌పి ఆదేశాల మేరకు 17వ తేదీలోగా విగ్రహ నిమజ్జనాలను మొత్తం పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భగా నిర్వహించే ర్యాలీల్లో ఎలాంటి అస్లీల నృత్యాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించరాదన్నారు. మద్యం సేవించి నిమజ్జనంలో పాల్గొన్నా చర్యలు తప్పవన్నారు.

వరద బాధితులకు దుళ్ల నాయకుల విరాళం

ప్రజాశక్తి- కడియం

విజయవాడ వరద బాధితులకు మండలంలోని దుళ్ల గ్రామ కూటమి నాయకులు, గ్రామస్తులు రూ.1,19,929 విరాళంగా అందించారు. ఈ మొత్తాన్ని రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరికి శనివారం అందించాలి. ఈ కార్యక్రమంలో ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, దుళ్ల కూటమి నాయకులు గుర్రపు కొండయ్యమాష్టారు, ముమ్మిడి దేవీనాగేశ్వరావు, సూరపురెడ్డి భరత్, గోపి దుర్గాప్రసాద్, కంటిపూడి శ్రీనివాస్, కులపాకుల సత్యనారాయణ, ముళ్లపూడి పాపారావు, ఎపిఎం అప్పల కొండ, డ్వాక్రా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కాటవరంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - సీతానగరం

కాటవరం గ్రామ సచివాలయంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రాజమహేంద్రవరంలోని అనూష హాస్పిటల్, శ్రీ సాయిరామ్ డెంటల్ హాస్పిటల్ అండ్ ఇంప్లాంట్ సెంటర్, డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్, డెల్టా హాస్పిటల్స్ అధ్వర్యంలో వైద్యులు వైద్య సేవలందించారు. రాజానగరం ఎంఎల్ఎ సతీమణి బత్తుల వెంకటలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వైద్య సేవలను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కాట్రగడ్డ అబ్బులు, తణుకు రమేష్‌బాబు, మండల కన్వీనర్ విజయ్ శంకర్, ఎన్‌డిఎ నాయకులు చిట్టూరి రంగారావు, గుడపాటి శ్రీనివాస్, గుడపాటి సురేష్ బాబు, మద్దిపాటి చౌదరి, గుడపాటి జయరాం పాల్గొన్నారు.

మాంటిస్సోరిలో ఓనం వేడుకలు


ప్రజాశక్తి - తాళ్లపూడి

తెలుగు సంప్రదాయాలతో పాటు అన్ని రకాల పండగల విశిష్టతను తమ పాఠశాల విద్యార్థులకు ప్రతి సంవత్సరం నేర్పిస్తున్నామని తాళ్లపూడిలోని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ వ్యవస్థాపక కరస్పాండెంట్ వివి.అనీష్ తెలిపారు. పాఠశాల ఆవరణలో శనివారం కేరళ సంప్రదాయ పద్ధతిలో ఆ రాష్ట్ర పండగ అయిన ఓనం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. కరస్పాండెంట్ అనిష్, ఆశాఅనీష్‌ల ఆధ్వర్యంలో పూలతో ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపకులు కేరళ సంప్రదాయ దుస్తులు ధరించారు. అనంతరం విద్యార్థులు తల్లిదండ్రులకు పాయసం అందించారు.



విశ్రాంత ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి

ప్రజాశక్తి - చాగల్లు



విద్య బుద్ధులు నేర్పిన విశ్రాంత ఉపాధ్యాయ సేవలు ఎన్నటికీ మరువలేనివని చాగల్లు ఎస్‌బిఐ మేనేజర్ కెపి.నాయుడు అన్నారు. చాగల్లు అంబేద్కర్ రీడింగ్ భవనంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నాయుడు హాజరై మాట్లాడారు. సెప్టెంబర్ నెల కార్యవర్గ సమావేశంలో పూజోత్సవ కార్యక్రమం నిర్వహించడం హర్షణీయమన్నారు. రాధాకష్ణన్ ఆశయాలను నేటితరం ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం విశ్రాంత సాంఘిక సంక్షేమ అధికారి టి.సాల్మన్ రాజు సతీమణి శాంతిసుధ జ్ఞాపకార్ధంగా సంఘంలోని 20 మంది విశ్రాంత ఉపాధ్యాయులను దుస్సాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో కె.నాగేశ్వరరావు, దాసరి నాగేశ్వరరావు, వెత్సా గంగాధరం, కెఎస్ఎన్.మూర్తి, కె.సత్యవాణి, బచ్చు వెంకటరత్నం, గండి డానియేలు, పి.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్ స్పాట్‌ల పరిశీలన

కడియం :



కడియం మండలంలోని పొట్టిలంక, కడియపులంక, బుర్రిలంక, వేమగిరి తదితర ప్రాంతాల్లో ప్రమాదాలు జరిగే ప్రాంతాలను శనివారం రాత్రి కలెక్టర్ పి.ప్రశాంతి పరిశీలించారు. జిల్లా పరిధిలో ప్రమాద కూడళ్లను గుర్తించి చేపట్టాల్సిన భద్రత చర్యలపై జాతీయ రహదారుల అధికారులకు సూచనలను చేశామన్నారు. ఆయా ప్రాంతాల్లో సూచికలను ఏర్పాటు చేసి వాహనదారులను అప్రమత్తం చేయాలన్నారు. ప్రమాదాలకు కారణమైన రహదారుల మరమ్మతులకు ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయాలన్నారు. నిర్దిష్టమైన ప్రాంతాల్లోనే వాహనాలను పార్కింగ్ చేసేలాగా అవగాహన కల్పించాలన్నారు. పెట్రోలింగ్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. కలెక్టర్ వెంట ఎస్‌పి డి.నరసింహకిషోర్, జాతీయ రహదారి ప్రాజెక్ట్ డైరెక్టర్ సురేంద్ర, ట్రాఫిక్ డిఎస్‌పి ఎం.వెంకటేశ్వర్లు, సౌత్ జోన్ డిఎస్‌పి భవ్య కిషోర్, ఇతర సమన్వయ శాఖల అధికారులు ఉన్నారు.

ఘనంగా హిందీ భాషా దినోత్సవం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం కెఎస్.మాణిక్యాలరావు అధ్యక్షతన శనివారం హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి హిందీ భాషను తప్పనిసరిగా నేర్చుకోవాలన్నారు. మాతృభాష తెలుగుతో పాటూ హిందీలోనూ పట్టు సాధించాలన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన హిందీ భాషా దినోత్సవ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. హిందీ ఉపాధ్యాయిని కరుటూరి జగన్మోహిని రాణి, మాట్లాడుతూ హిందీ భాషలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడల్లో భాష్యం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి జడ్‌పిహెచ్ స్కూల్లో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీల్లో దేవరపల్లి భాష్యం స్కూలుకు చెందిన 35 మంది విద్యార్థులు ప్రతిభ కనబర్చి నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ పి.పేరయ్య నాయుడు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను శిక్షణనిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు జె.దుర్గా ప్రసాద్, ఎస్.మంజులను భాష్యం జోనల్ ఇన్‌ఛార్జి వి.ఆంజనేయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో చాంప్స్ ప్రిన్సిపల్ షేక్ షబ్నా, ఉపాధ్యాయులు, పాల్గొనారు.

విద్యార్థుల అవసరాలు తీర్చడం అభినందనీయం..

తాళ్లపూడి : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల అవసరాలు గుర్తించి వాటిని తీర్చడంలో దాతలు చూపిస్తున్న ఔదార్యం వెలకట్టలేని బల్లిపాడు జెబి పాఠశాల హెచ్ఎం జి.విజయకుమార్ అన్నారు. ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన గుర్తింపు కార్డులను గ్రామానికి చెందిన వల్లిపల్లి సతీష్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడారు. మరి కొంతమంది దాతలు విద్యార్థులకు అవసరమైన బెల్టులుఏ, టైలు అందజేయడానికి ముందుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్కూల్ మేనేజ్‌మెంట్ చైర్మన్ ఐ.మౌనిక, వైస్ చైర్మన్ వి.ప్రసన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వరద కలవరం...చిరుత కలకలం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఓ వైపు గోదావరి మరోవైపు ఏలేరు వరదలు ఉమ్మడి జిల్లాను గడిచిన వారం రోజులుగా అనేక గ్రామాలను ముంచెత్తాయి. ఏలేశ్వరం, గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో సుమారు లక్ష ఎకరాల్లో పంట నష్టం జరగటంతో పాటు పలు కాలనీలు జలమయం అయ్యాయి. మెట్ట ప్రాంతానికి గుండెకాయ లాంటి ఏలేరు జలాశయం కనీవినీ ఎరుగని నష్టాన్ని మిగిల్చింది. సుమారు 65 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. మరోవైపు గోదావరి పరివాహక ప్రాంతంలోనూ ప్రమాద ఘంటికలు మోగాయి. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 36 గ్రామాలు జలదిగ్బంధనంలో చిక్కుకున్నాయి. అధికార యంత్రాంగం అప్రమత్తం అవ్వటంతో వరద బాధితులకు కొంత మేర ఊరట లభించింది. వరద కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని, ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అధికార, విపక్ష నేతల పర్యటనలు

వరద ప్రాంతాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటించి వరద బాధితులకు భరోసా కల్పించారు. వరి రైతులకు హెక్టారుకు రూ.25 వేలు ఇస్తామని ప్రకటించారు. అదేవిధంగా బాధితులకు సాయం అందిస్తామని చెప్పారు. మరోవైపు విపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముంపు ప్రాంతాల్లో రోడ్ షో నిర్వహించారు. కొన్ని చోట్ల బాణాసంచా కాల్చటంతో విమర్శలకు దారి తీసింది. ఈ రెండు పర్యటనలో అధికార, విపక్ష నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవటం పరిపాటిగా మారింది. ఏలేరు వరదకు గత ప్రభుత్వ వైఫల్యమే కారణమని టిడిపి విమర్శలు చేయగా, ప్రతిపక్ష వైసిపి అధినేత కూడా అదే స్థాయిలో విరుచుకుపడ్డారు. ముంపు నివారణ చర్యలు తీసుకోవటంతో గత ప్రభుత్వంతో పాటు ప్రస్తుత ప్రభుత్వమూ విఫలమైందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రజలు ఇబ్బందులలో ఉన్న ప్రస్తుత పరిస్థితులలో బాధితులకు సత్వర సాయం అందించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

చిరుత కలవరం

రాజమహేంద్రవరంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో చిరుత సంచారం కలకలం రేగింది. గత వారం రోజులుగా చిరుత జాడ కోసం అటవీశాఖ అధికారులు జల్లెడ పడుతున్నారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేయటంతో పాటు కొన్ని ప్రత్యేక ప్రాంతాల్లో బోనులు ఏర్పాటు చేశారు. చిరుత దాడి చేసిందంటూ సోషల్ మీడియాలో వచ్చిన వదంతులు రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల ప్రజలను మరింత భయాందోళనకు గురిచేసింది. అయితే



ఇటువంటి వదంతులు ప్రచారం చేయొద్దంటూ అధికారులు హెచ్చరించటంతో కొంత అడ్డుకట్ట పడింది. అయితే హౌసింగ్ బోర్డు కాలనీ పరిసర ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ అధికారులు హెచ్చరిస్తున్నారు. చిరుత సంచారంపై త్వరితగతిన స్పష్టమైన ప్రకటన చేసిన భరోసా ఇవ్వాల్సి ఉంది.

సీతారాం ఏచూరికి ఘన నివాళులు

సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి జిల్లాలోని ప్రజలను కలచి వేసింది. వివిధ రాజకీయ పార్టీల శ్రేణులు సైతం నివాళులర్పించారు. మరోవైపు వామపక్ష శ్రేణులను, అభిమానులను, కార్యకర్తలకు ఏచూరి మృతి వార్త తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. జిల్లాలోని ఆయన అడుగుజాడలను ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు గుర్తు చేసుకున్నాయి. కేంద్రంలోని బిజెపి సారధ్యంలో భారత రాజ్యాంగంపై దాడి జరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఏచూరి వంటి నాయకుని కోల్పోవడం తీరని లోటు అనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

నేరాలు ఘోరాలు

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ప్రజాశక్తి - సీతానగరం

ముగ్గళ్ల నుంచి కూనవరం రోడ్డులో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను ఎస్ఐ రామ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం రాత్రి రఘుదేవపురం గ్రామానికి చెందిన చిట్టూరి సాయి, ముగ్గళ్ల గ్రామానికి చెందిన రుద్రం వెంకట్రావులకు చెందిన ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తున్నారని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని మృతి

ప్రజాశక్తి - సీతానగరం

రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని మృతి చెందింది. లక్ష్మీరూపాకుమారి(12), కాటవరం ఎంపిపి పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. ఎప్పటిలానే శుక్రవారం ఉదయం ఆమెను తండ్రి పాఠశాలకు తీసుకెళ్లాడు. సాయంత్రం ఒక ట్రక్ ఆటో ఎక్కి తిరిగి వస్తుండగా కాటవరం రైస్ మిల్లు మలుపులో విద్యార్థి ఆటోపై నుంచి కిందపడిపోయింది. ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయమైంది, వెంటనే చికిత్స నిమిత్తం హుటాహుటిన రాజమహేంద్రవరంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందింది. బాలిక తండ్రి వెంకటరావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ రామ్‌కుమార్ తెలిపారు.



బహుమతులు అందుకుంటున్న విజేతలు

అథ్లెటిక్స్‌లో విద్యార్థుల్లో ప్రతిభ

ప్రజాశక్తి-ఆలమూరు

ఊబలంకలో ఇటీవల జరిగిన కోనసీమ జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల నందు చెముడులంక శ్రీతిర్నాతి సూర్యనారాయణమూర్తి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జయకేతనం ఎగరవేశారు. అండర్-14 ట్రయోధన్- సి క్యాటగిరి నందు జాన్ రూపేష్ జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించాడు. అండర్ 16 బాయ్స్ క్యాటగిరి లో లాంగ్ జంప్ నందు డి.సత్యనారాయణ ప్రథమ స్థానం, ఎస్.పవన్ కుమార్ ద్వితీయ స్థానం, శివరామకష్ణ తతీయ స్థానం సాధించారు. జావలిన్ త్రోలో విత్తనాల సత్తిబాబు తతీయ స్థానం సాధించాడు. వీరందరూ గుంటూరు లో నాగార్జున యూనివర్సిటీ నందు జరుగు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కాబడ్డారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డి.సత్తిబాబు శనివారం తెలిపారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శివరాంకుమార్, ఉపాధ్యాయులు డి.సత్తిరాజు అభినందించారు.

హై జంప్‌లో విద్యార్థికి బంగారు పతకం

రామచంద్రపురం : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి కె.అరుణ్ కుమార్ హై జంప్ లో గోల్డ్ మెడల్ సాధించారు. శుక్రవారం రావులపాలెం మండలం ఊబలంక జెడ్‌పి హైస్కూల్లో కోనసీమ అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అండర్-20 హైజంప్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. అక్టోబర్ 4,5 తేదీల్లో ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరగబోయే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో అరుణ్ పాల్గొంటారని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ నెల్లి వీరబాబు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు అరుణ్ కుమార్ ను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు.

వలీబాబా గంధోత్సవానికి కనీస సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి-అమలాపురం

ఈనెల 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు ముమ్మిడివరం నియోజకవర్గం కొత్తలంక గ్రామంలో ఉన్న చారిత్రక వలిబాబా గంతోత్సవం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో దర్గా వద్ద కనీస ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్‌కు శనివారం ముస్లిం నేతలు వినతి పత్రం అందించారు.కార్యక్రమంలో జిల్లా టిడిపి మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి ఎండి బషీర్, అమలాపురం నియోజకవర్గ టిడిపి మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి అమీర్ ముస్లిం నాయకుల తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం : కొత్తలంక వలీ బాబా ఉరుసు ఉత్సవాలు నేటి నుండి మూడు రోజులు పాటు జరుగుతాయని ఉత్సవ కమిటీ శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఆదివారం గంధం పూయుట సోమవారం దీపారాధన మంగళవారం జియారత్ వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి - సామర్లకోట

ఈనెల 15వ తేదీ నుంచి 19వ తేదీ వరకూ జరిగే వినాయక విగ్రహాల నిమజ్జనాలకు అన్ని శాఖల అధికారులు, వినాయక మండపాల నిర్వహకులు నిబంధనలు విధిగా పాటించాలని తహశీల్దార్ డి.చంద్రశేఖర రెడ్డి అన్నారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన పలు శాఖల అధికారులతో ఆయన మాట్లాడుతూ సామర్లకోట భీమేశ్వర ఆలయం స్నానాల రేవువద్ద మండలం లోని వేట్లపాలెం, జి మేడపాడు గ్రామాల్లోని గోదావరి కాలువల రేవులవద్ద నిమజ్జన కార్యక్రమాలకు అనుమతి ఉన్నట్లు చెప్పారు. 5 రోజులపాటు జరిగే కార్యక్రమంలో 122 గణపతి విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు కమిటీలు సిద్ధమవుతున్నారన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ పివిఎస్.మూర్తి, మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, పంచాయితీ కార్యదర్సులు, ఇరిగేషన్, మత్యశాఖ, ట్రాన్స్ కో అధికారులు పాల్గొన్నారు.

మహాలక్ష్మికి ప్రకాశం పంతులు అవార్డు

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని పోలేకుర్రు పంచాయతీ తోటపేట గ్రామానికి చెందిన పెయ్యల మహాలక్ష్మికి టంగుటూరి ప్రకాశం పంతులు స్మారక అవార్డు వరించింది. గ్రామానికి చెందిన పెయ్యల ధనరాజు, సంధ్యనారాణి దంపతుల కుమార్తె మహాలక్ష్మి ఇటీవల విడుదల చేసిన పీజీ ఎంట్రన్స్ టెస్ట్‌లో స్టేట్ 59 ర్యాంకు (సైకాలజీలో స్టేట్ 2) సాధించింది. ఈ నేపథ్యంలో రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో టంగుటూరి ప్రకాశం పంతులు స్మారక అవార్డును ఆమె అందుకున్నారు. అవార్డు అందుకున్న మహాలక్ష్మికి ఎండి, యుడబ్ల్యుఏ అధ్యక్షులు పెయ్యల రమేష్, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

16న హార్మోనిస్ట్ శ్రీనివాస్‌కు సన్మానం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని కాండ్రకోట గ్రామంలోని విజయ గణపతి ఆలయం వద్ద ఈ నెల 16న ప్రముఖ హార్మోనిస్టు, భజన పాటల రచయిత, ప్రజానాట్యమండలి సభ్యుడు నీలం శ్రీనివాస్‌కు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో భజన బృందాలు, కళాకారులు పాల్గొంటారన్నారు.

మాధవరాయునిపేటలో అన్నదానం

ప్రజాశక్తి - తాళ్లరేవు

స్థానిక మాధవరాయునిపేట గణేష్ నగర్‌లో గణపతి నవరాత్రుల సందర్భంగా శనివారం అన్నదానం నిర్వహించారు. స్థానిక గణేష్ యూత్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా హిందీ భాషా దినోత్సవం

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల హిందీ విభాగం ఆధ్వర్యంలో హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన ఈ వేడుకల్లో సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు కెవివి.సత్యనారాయణ మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, ఫాన్సీడ్రెస్, వక్తృత్వ పోటీల విజేతలకు ప్రశంసాపత్రాలను, జ్ఞాపికలను అందించారు.

ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల అధ్యాపకులు గురుబ్రహ్మ పురస్కారాలను అందుకున్నట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు తెలిపారు. స్థానిక సూర్య కళామందిర్లో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఏడవ వార్షికోత్సవంలో ఆదిత్య డిగ్రీ కళాశాల అధ్యాపకులు టి.తేజేశ్వరరావు, ఎల్.దివాకర్‌రావులకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను, గురుబ్రహ్మ పురస్కారాలను అందించారు. అవార్డులను అందుకున్న అధ్యాపకులను ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి అభినందించారు.

ముగిసిన టెక్ ఫెస్ట్ - 2కె24

ప్రజాశక్తి - గండేపల్లి

సురంపాలెమ్ ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాల నిర్వహించిన రాష్ట్ర స్థాయి వేద టెక్ ఫెస్ట్ శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో ప్రిన్సిపల్ ఎస్‌టివిఎస్.కుమార్ వివిధ విభాగాల్లో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులను అభినందించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ పోలి టెక్ ఫెస్ట్‌కి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1000 మంది విద్యార్థులు హాజరయ్యారు.

నులి పురుగులతో రక్తహీనత

ప్రజాశక్తి - ఏలేశ్వరం

కడుపులో నులి పురుగులు ఉంటే విద్యార్థులు రక్తహీనత, ఇతర అనారోగ్యాలు బారిన పడతారని ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ అన్నారు. శనివారం మండలంలోని సిరిపురం జడ్‌పి ఉన్నత పాఠశాలలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ విద్యార్థులలో రక్తహీనత, ఆకలి లేమి వంటి అనేక సమస్యలు వస్తాయని తెలిపారు. ప్రతి విద్యార్థితోను నులి పురుగు నివారణ మాత్రలు విధిగా వేయించేలా ఉపాధ్యాయులు దృష్టి సారించాలని అన్నారు. మండలంలో అన్ని పాఠశాలల హెచ్‌ఎంలకు నులిపురుగుల నివారణ కొరకు మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వైద్యులు, వైద్య సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

16న పుస్తకాల ఆవిష్కరణ

ప్రజాశక్తి - పెద్దాపురం

సాహితీ స్రవంతి, ఏనుగు లక్ష్మణ కవి సాహిత్య పీఠం ఆధ్వర్యంలో ఈనెల 16 న ప్రముఖ కవి, రచయితలు యర్రమిల్లి నాగేశ్వరరావు, తాటిగడప సుబ్బారావు రచించిన 'ఏకమ్', యర్రమిల్లి వెంకట రామ, అనంత సత్యప్రసాద్ రచించిన 'అనేకం' పద్య, గద్య సంపుటిలు ఆవిష్కరణ సభ జరుగుతుందని పెద్దాపురం సాహితీ స్రవంతి కార్యదర్శి కొత్త శివ తెలిపారు. స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో 16 వ తేదీ ఉదయం జరిగే ఈ పుస్తకాల ఆవిష్కరణ సభకు సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ జోష్యుల కృష్ణబాబు అధ్యక్షత వహిస్తారన్నారు. ఈ సభలో గురు సహస్రావధాని కడిమిళ్ళ వరప్రసాద్ పాల్గొంటారన్నారు.

ఆదాయానికి గండి కొడితే సహించేది లేదు


ప్రజాశక్తి - కోటనందూరు

ప్రభుత్వ ఆదాయానికి గండి కొడితే సహించేది లేదని మండలి సభాపక్ష నేత యనమల రామకృష్ణుడు హెచ్చరించారు. శనివారం తేటగుంట టిడిపి కార్యాలయంలో ఆర్‌డిఒ సీతారామారావు, జిల్లా మత్స్య శాఖ అధికారి కరుణాకర్‌రావు, ఇతర అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక, గ్రావెల్ తవ్వకాలకు ప్రభుత్వ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అనుమతులు లేకుండా తవ్వకాలు సాగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత ప్రభుత్వంలో తుని మునిసిపాలిటీ పరిధిలో గొల్ల అప్పారావు సెంటర్లో ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు సాగించారని వాటిపై చర్యలు తీసుకోవలని సూచించారు.

యానాం విద్యార్థినికి ప్రథమ ర్యాంక్

ప్రజాశక్తి - యానాం

2024-25 విద్యాసంవత్సరంలో నాన్ నీట్ కోర్సుల్లో యానాంకు చెందిన ఇండుగుల తన్మయి పుదుచ్చేరి రాష్ట్రస్థాయిలో ఇనరల్ కేటగిరిలో ప్రథమ ర్యాంకు సాధించింది. శనివారం సెంటాక్ సంస్థ విడుదల చేసిన జాబితాలో 98.44 స్కోర్‌ను సాదించి ప్రథమ ర్యాంకులో నిలిచింది. ఆమెకు పుదుచ్చేరిలో రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ అఫ్ వెటర్నరీ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ కళాశాలలో సీటు లభించినున్నదని కుటుంబీకులు తెలిపారు. ఆమె తండ్రి ఇండుగుల మోహన్ స్థానిక ప్రభుత్వ ఎంజిజి బాయ్స్ హైస్కూల్లో ఎన్‌సిసి ఆధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తన్మయిని పలువురు అభినందించారు.



ఇండుగుల తన్మయి

రచయిత ప్రతాప్‌నకు సన్మానం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షులు, రచయిత డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ను శనివారం భీమనపల్లి పంచాయతీ భట్లుపాలెం ఎవిఎస్ఎన్ జూనియర్ కళాశాలలో ఘనంగా సత్కరించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అడపా గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కత్తిమండను సత్కరించారు. శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో140 శతాధిక కవి సమ్మేళనాలు నిర్వహించడం అభినందనీయ విషయమన్నారు.. కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ ప్రిన్సిపల్ మధుర కృపానందం, కళాశాల సీనియర్ తెలుగు లెక్చరర్ డాక్టర్ నల్లా నరసింహమూర్తి, సాహితీవేత్త డాక్టర్ బివివి.జనత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ ఛైర్మన్ కొండయ్యకు సత్కారం

ప్రజాశక్తి- మామిడికుదురు

పెదపట్నం లంక గిడుగు వారి పాలెం బాలగణపతి ఆలయ కమిటీ ఛైర్మన్ గుండా బత్తుల సత్యనారాయణ మూర్తి (కొండయ్య) దంపతులను స్థానికులు శనివారం సువర్ణ సింహ తలాటం అందించి ఘనంగా సత్కరించారు ప్రతి ఏటా గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడంతో పాటు, పలు సామాజిక సేవా కార్య కార్యక్రమాల ద్వారా అండగా నిలవడం, కళాకారునిగా కళారంగానికి కొండయ్య సేవలందించారని పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుందరనేడి రాజేష్ కుమార్, అడబాల తాతకాపు, ఎంపిటిసి సభ్యుడు కొమ్ముల జంగమయ్య తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఏలేశ్వరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరం లో 150 మందికి పరీక్షల నిర్వహించి 50 మందికి కళ్ళ జోళ్ళు అందజేశారు. అనంతరం 20 మంది వితంతువులకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ప్రొఫెసర్ ఎన్‌విబిఎస్ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 180 దేశాల్లో లయన్స్ క్లబ్ సేవలందిస్తుందని తెలిపారు. ఏలేశ్వరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ అనసూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా సేవలు అందించటం ఎంతో మానసిక సంతృప్తిని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ గవర్నర్ లయన్ సుబ్బరాజు, ఏలేశ్వరం క్లబ్ కార్యదర్శి ఊర రాజబాబు, కోశాధికారి కప్పల నాగభూషణం, జ్యోతుల నాగ సత్య శ్రీనివాస్, ఎడివి.ప్రసాద్, సూర్య గోపి పాల్గొన్నారు.



వృద్ధులకు చీరలు పంపిణీ చేస్తున్న లైన్‌క్లబ్ ప్రతినిధులు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

I.A.No284/2024 in O.S.No.11/2020

Between:
Chandramouli Kameswara Rao,
...Petitioner/Plaintiff
And
Polapragada Srinivasa Murthy (died) and others
...Respondents/Deffendents
2. Polapragada Ram Jagadeeswari, W/o.Srinivas Murthy,Hindu, aged years, R/o.D.No.79-16-5/4, Syamala Nagar, Ward-12 Rajamahendravaram.
3. Polapragada Sriram Animish, S/o.Srinivas Murthy, Hindu, aged years, R/o.D.No.79-16-5/4, SyamalaNagar, Ward-12, Rajamahendravaram.
2,3...Respondents/Defendants

పై నంబరు పిటీషన్‌లో2,3, రెస్పాండెంట్లు / ప్రతివాద్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 24-09-2024 సం॥రం తేది ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటిషన్ మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
T.S.R.మూర్తి(అంజిబాబు)
రాజమండ్రి అడ్వకేటు
14-09-2024 రాజమండ్రి

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

I.A.No283/2024 in O.S.No.11/2020

Between:
Chandramouli Kameswara Rao,
...Petitioner/Plaintiff
And
Polapragada Srinivasa Murthy (died) and others
...Respondents/Deffendents
2. Polapragada Ram Jagadeeswari, W/o.Srinivas Murthy,Hindu, aged years, R/o.D.No.79-16-5/4, Syamala Nagar, Ward-12 Rajamahendravaram.
3. Polapragada Sriram Animish, S/o.Srinivas Murthy, Hindu, aged years, R/o.D.No.79-16-5/4, SyamalaNagar, Ward-12, Rajamahendravaram.
2,3...Respondents/Defendants

పై నంబరు పిటీషన్‌లో2,3, రెస్పాండెంట్లు / ప్రతివాద్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 24-09-2024 సం॥రం తేది ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటిషన్ మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
T.S.R.మూర్తి(అంజిబాబు)
రాజమండ్రి అడ్వకేటు
14-09-2024 రాజమండ్రి

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

I.A.No282/2024 in O.S.No.11/2020

Between:
Chandramouli Kameswara Rao,
...Petitioner/Plaintiff
And
Polapragada Srinivasa Murthy (died) and others
...Respondents/Deffendents
2. Polapragada Ram Jagadeeswari, W/o.Srinivas Murthy,Hindu, aged years, R/o.D.No.79-16-5/4, Syamala Nagar, Ward-12 Rajamahendravaram.
3. Polapragada Sriram Animish, S/o.Srinivas Murthy, Hindu, aged years, R/o.D.No.79-16-5/4, SyamalaNagar, Ward-12, Rajamahendravaram.
2,3...Respondents/Defendants

పై నంబరు పిటీషన్‌లో2,3, రెస్పాండెంట్లు / ప్రతివాద్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 24-09-2024 సం॥రం తేది ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటిషన్ మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
T.S.R.మూర్తి(అంజిబాబు)
రాజమండ్రి అడ్వకేటు
14-09-2024 రాజమండ్రి

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

S.O.P.No.6/2024

Between:
1. Godi Padma
2. Godi PedaKanchana
3. Godi Mamatha. ...Petitioners
And
The Executive Engineer Godavari Head works division Dowleswaram, Rajamundry
...Respondent

పై నంబరు పిటిషన్‌లో రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 20-09-2024 సం॥రం తేది ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటిషన్ మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
G.మోహన్‌వంశీ
రాజమండ్రి అడ్వకేటు
14-09-2024 రాజమండ్రి9441485759

INTHE COURT OF THE SENIOR CIVIL JUDGE RAMACHANDRAPURAM

I.A.No.1135/2019 in O.S.No.599/2015

Between:
Bellapu Narayudu and 2 others
...Petitioners/Platintiff
(Plaintiffs saved for the benefit of all SC Persons of Challayammapeta of Ryavaram Mandal)
And
Karri Venkata Rama Reddy(died)s others
...Respondents/Defendents
To,
R8) Karri varalakshmi D/o.Venkata Rama Reddy, aged 25years, R/o.D.No.2-45, Opp Luthern Church,Rayavaram Village, Rayavaram Mandal,E.G.Dist.
R9) Karri Seethamahalakshmi D/o.Venkata Rama Reddy aged 23years,R/o.D.No.2-45, Opp Luthern Church,Rayavaram Village, Rayavaram Mandal, E.G.Dist

దావాసమను

పై నంబర్ దావాలో వాది దావా పరిహారం నిమిత్తం మీపై (8వ,9వ ప్రతివాదులు) దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీ యొక్క హాజరు నిమిత్తమై శ్రీ కోర్టు వారు ఎన్ని సార్లు సమన్లు జారీ చేసినను సమన్లు తీసుకోని కారణంగా శ్రీ కోర్టు వారు పై నంబర్ దావాలో మీ యొక్క హాజరు నిమిత్తం ది.04-10-2024 తేదీన వాయిదా వేసియున్నారు. కావున సదరు దావాలో మీకు ఏమైన వాదనలు కాని, ఆక్షేపణలు కాని ఉన్న యెడల వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు పై కోర్టు నందు మీరు స్వయంగా కాని, ప్లీడరు తోగాని హాజరు అయ్యి మీ వాదనలు ఆక్షేపణలు తెలియపరచువలెను. లేనిచో మీ పరోక్షము తీర్మానించడం జరుగునని ఇందుమూలముగా తెలియచేయడమైనవది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
BH. పద్మనాభరాజు
రామచంద్రపురం వాది తరుపు అద్వకేటు
06-09-2024 రామచంద్రవపురం

INTHE COURT OF THE SENIOR CIVIL JUDGE RAMACHANDRAPURAM

I.A.No.1134/2019 in O.S.No.599/2015

Between:
Bellapu Narayudu and 2 others
...Petitioners/Platintiff
(Plaintiffs saved for the benefit of all SC Persons of Challayammapeta of Ryavaram Mandal)
And
Karri Venkata Rama Reddy(died)s others
...Respondents/Defendents
To,
R8) Karri varalakshmi D/o.Venkata Rama Reddy, aged 25years, R/o.D.No.2-45, Opp Luthern Church,Rayavaram Village, Rayavaram Mandal,E.G.Dist.
R9) Karri Seethamahalakshmi D/o.Venkata Rama Reddy aged 23years,R/o.D.No.2-45, Opp Luthern Church,Rayavaram Village, Rayavaram Mandal, E.G.Dist

దావాసమను

పై నంబర్ దావాలో వాది దావా పరిహారం నిమిత్తం మీపై (8వ,9వ ప్రతివాదులు) దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీ యొక్క హాజరు నిమిత్తమై శ్రీ కోర్టు వారు ఎన్ని సార్లు సమన్లు జారీ చేసినను సమన్లు తీసుకోని కారణంగా శ్రీ కోర్టు వారు పై నంబర్ దావాలో మీ యొక్క హాజరు నిమిత్తం ది.04-10-2024 తేదీన వాయిదా వేసియున్నారు. కావున సదరు దావాలో మీకు ఏమైన వాదనలు కాని, ఆక్షేపణలు కాని ఉన్న యెడల వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు పై కోర్టు నందు మీరు స్వయంగా కాని, ప్లీడరు తోగాని హాజరు అయ్యి మీ వాదనలు ఆక్షేపణలు తెలియపరచువలెను. లేనిచో మీ పరోక్షము తీర్మానించడం జరుగునని ఇందుమూలముగా తెలియచేయడమైనవది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
BH. పద్మనాభరాజు
రామచంద్రపురం వాది తరుపు అద్వకేటు
06-09-2024 రామచంద్రవపురం

INTHE COURT OF THE SENIOR CIVIL JUDGE RAMACHANDRAPURAM

I.A.No.1133/2019 in O.S.No.599/2015

Between:
Bellapu Narayudu and 2 others
...Petitioners/Platintiff
(Plaintiffs saved for the benefit of all SC Persons of Challayammapeta of Ryavaram Mandal)
And
Karri Venkata Rama Reddy(died)s others
...Respondents/Defendents
To,
R8) Karri varalakshmi D/o.Venkata Rama Reddy, aged 25years, R/o.D.No.2-45, Opp Luthern Church,Rayavaram Village, Rayavaram Mandal,E.G.Dist.
R9) Karri Seethamahalakshmi D/o.Venkata Rama Reddy aged 23years,R/o.D.No.2-45, Opp Luthern Church,Rayavaram Village, Rayavaram Mandal, E.G.Dist

దావాసమను

పై నంబర్ దావాలో వాది దావా పరిహారం నిమిత్తం మీపై (8వ,9వ ప్రతివాదులు) దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీ యొక్క హాజరు నిమిత్తమై శ్రీ కోర్టు వారు ఎన్ని సార్లు సమన్లు జారీ చేసినను సమన్లు తీసుకోని కారణంగా శ్రీ కోర్టు వారు పై నంబర్ దావాలో మీ యొక్క హాజరు నిమిత్తం ది.04-10-2024 తేదీన వాయిదా వేసియున్నారు. కావున సదరు దావాలో మీకు ఏమైన వాదనలు కాని, ఆక్షేపణలు కాని ఉన్న యెడల వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు పై కోర్టు నందు మీరు స్వయంగా కాని, ప్లీడరు తోగాని హాజరు అయ్యి మీ వాదనలు ఆక్షేపణలు తెలియపరచువలెను. లేనిచో మీ పరోక్షము తీర్మానించడం జరుగునని ఇందుమూలముగా తెలియచేయడమైనవది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
BH. పద్మనాభరాజు
రామచంద్రపురం వాది తరుపు అద్వకేటు
06-09-2024 రామచంద్రవపురం

NAME CHANGE

Darlamka Satyanarayana (New Name), S/o or D/o or W/O Darlamka Ramarao previously called Satyanarayana (Old Name), Resident of (Address) 2-116 Now changed my name from Satyanarayana (Old Name) To Darlamka Satyanarayana (New Name). Hence forth I will be called as **Darlamka Satyanarayana** (New Name) for all purpose.

లింక్ డాక్యుమెంట్స్ పడిపోయినవి

తాళ్ళరేవు మండలం, పి.మల్లవరం గ్రామపంచాయితి పరిధిలో గల పత్తిగొంది గ్రామకాపురస్తురాలగు గుత్తుల వీరవెంకట సత్యవతి W/o.సత్యనారాయణ, వయస్సు(53)సం.లు నాకు సంబంధించిన 1826/1998 నెంబరుగల ఒరిజినల్ లింక్ క్రియా డాక్యుమెంట్స్‌ను బేగ్‌లో పెట్టుకొని, ది.03-09-2024 తేదీన పత్తిగొందినుంచి తాళ్ళరేవు మండలం ఆటోలో వెళ్ళి తిరిగి వచ్చు చుండగా పి.మల్లవరం గ్రామం దగ్గర నాయొక్క లింక్ డాక్యుమెంట్స్ గల బ్యాగ్ పడిపోయినది. ఎంతవెతికినా దొరకలేదు. కావున ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది అడ్రస్ నందు తెలియపరచవలెను.

గుత్తుల వీర వెంకట సత్యవతి W/o. సత్యనారాయణ
పత్తిగొంది, పి.మల్లవరం గ్రామపంచాయితి
తాళ్ళరేవు మండలం, సెల్: 9849871494

ప్రకటన



శ్రీమతి కుంచె వెంకటలక్ష్మి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అల్లవరం మండలం, కొమరగిరి పట్నం గ్రామం కొనుకు సింహాద్రి S/o గంగిశెట్టి గారు వ్రాయించి ఇచ్చిన ప్రకటన.

నా మేనకోడలు అయిన కుంచె వెంకటలక్ష్మి కొమరగిరిపట్నం గ్రామంలో కుంచె నాగరత్నం W/0 కొండయ్య (లేటు) దంపతులకు ది. 16-07-1971 తేదీన జన్మించింది. కుంచె వెంకటలక్ష్మి పుట్టిన తేదీ గ్రామ పంచాయతీలో నమోదు కాలేదు. కావున ఎవరికైనా అభ్యంతరములు ఉన్నయెడల పది రోజులలో తెలియజేయగలరు.

కొనుకు సింహాద్రి,
S/o గంగిశెట్టి, కొమరగిరి పట్నం ,
అల్లవరం మండలం సెల్: 9704332447



